# High Level Meeting of the L.69 Group on "Reinvigorating Multilateralism and Achieving Comprehensive Reform of the UN Security Council”

September 23, 2022

# “బహుళపక్షవాదాన్ని పునరుజ్జీవింపజేయడం మరియు యూఎన్ భద్రతా మండలి యొక్క సమగ్ర సంస్కరణలను సాధించడం”పై ఎల్.69 గ్రూప్ ఉన్నత స్థాయి సమావేశం

సెప్టెంబర్ 23, 2022

1. బహుళపక్షవాదాన్ని పునరుజ్జీవింపజేయడం మరియు ఐక్యరాజ్యసమితి (యూఎన్) భద్రతా మండలి యొక్క సమగ్ర సంస్కరణలను సాధించడం” అనే అంశంపై ఎల్.69 గ్రూప్ మరియు ఇతర ఆహ్వానిత సారూప్య దేశాల సభ్యుల ఉన్నత స్థాయి సమావేశం ఈ రోజు న్యూయార్క్‌లో, 77వ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ (యూఎన్‌జీఏ) సందర్భంగా జరిగింది. ఈ సమావేశానికి సెయింట్ విన్సెంట్ అండ్ గ్రెనడైన్స్ ప్రధాని గౌరవనీయ శ్రీ రాల్ఫ్ గోంజాల్వేజ్ అధ్యక్షత వహించారు అలాగే భారత విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్. జైశంకర్ సహాధ్యక్షత వహించారు.

2. సంస్కరణలకు అనుకూల సభ్య దేశాలకు సంబంధించిన ఎల్.69 గ్రూప్ వ్యవస్థాపన యొక్క 15వ వార్షికోత్సవాన్ని ఈ భేటీ స్మరించుకుంది. భద్రతా మండలిలో సమగ్ర సంస్కరణలను సాధించడం అలాగే, అంతిమంగా బహుళపక్షవాదాన్ని బలోపేతం చేయాలన్న ఉమ్మడి ఆకాంక్ష ద్వారా సంఘటితమైన ఆఫ్రికా, లాటిన్ అమెరికా మరియు కరీబియన్, ఆసియా మరియు పసిఫిక్‌కు చెందిన ప్రధానంగా అభివృద్ధి చెందుతున్న దేశాలన్నీ ఈ గ్రూప్‌లో ఉన్నాయి. ఎల్.69 గ్రూప్‌నకు ప్రస్తుతం సెయింట్ విన్సెంట్ మరియు గ్రెనడైన్స్ అధ్యక్షత వహిస్తోంది.

3. ఈ రోజు జరిగిన ఉన్నత స్థాయి భేటీలో, ఎల్.69 గ్రూప్ మరియు ఇతర సారూప్య దేశాల సభ్యులు పాల్గొన్నారు. మరింత సమ్మిళిత, బాధ్యతాయుత మరియు భాగస్వామ్యంతో కూడిన అంతర్జాతీయ పరిపాలనా స్వరూపం కోసం పిలుపునిస్తూ చేతులు కలిపారు. సమకాలీన ప్రపంచ వాస్తవికతను

ప్రతిబింబించే విధంగా భద్రతా మండలిని తక్షణం సమగ్రంగా సమీక్షించాలని వారు పిలుపునిచ్చారు.

4. సమావేశం ముగింపు సందర్భంగా, ఇందులో పాల్గొన్నవారు జనరల్ అసెంబ్లీ 77వ సెషన్ సమయంలో "కొత్త జీవితాన్ని ప్రేరేపించడం" కోసం, "కాల్ టు యాక్షన్" ఉమ్మడి ప్రకటన చేశారు. భద్రతా మండలి యొక్క సమగ్ర సంస్కరణలను సాధించేందుకు ఐక్యరాజ్యసమితి సభ్య దేశాలన్నీ చేతులు కలపాల్సిన అవసరం ఉందని కూడా వారు పిలుపునిచ్చారు.

**న్యూయార్క్**
**సెప్టెంబర్ 23, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.